పత్రికాప్రకటన కాకినాడ, డిసెంబర్ 20, 2018.

శాంతి ప్రదాత యేసు క్రీస్తు.

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

ప్రజలు సుఖ సంతోషాలలలో జీవిచాలని, శాంతి అనుగ్రహించడానికి ఈ లోకానికి యేసు క్రీస్తు వచ్చాడని ఆయన తెలిపిన శాంతి ప్రబోధల ద్వారా అందరూ కుటంబంగా క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

గురువారంనాడు స్థానిక అంబేద్కర్ భవన్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని ఎటువంటి అడ్డుగోడలు లేకుండా, ప్రజలందరూ అందరూ ఒక కుటుంబముగా సంతోషంగా గడపాలని, కుటుంబమే దేశానికి వెన్నెముక వంటిదన్నారు. క్రిస్మస్ పండుగను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని మైనారిటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి కోరడం జరిగిందని, రాష్ట్రమంతటా ఈ పండుగను ప్రభుత్వ పరంగా నిర్వహించడానికి ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ నెల 21వ తేదీన రాజమహేంద్రవరంలో క్రిస్మస్ పండుగను ప్రభుత్వపరంగా నిర్వహిస్తామని, ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కలక్టర్ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఎల్‌కేజి నుండి లక్నో కాన్వెంట్‌లో చదివానని, లక్నో, ఉత్తర్ ప్రదేశల్లో అన్ని కాన్వెంట్లలో క్రమశిక్షణ, దైవభక్తితో చదువు చెప్తారన్నారు. ప్రతీ ఆదివారం చర్చుకు వెళ్ళడం డిసెంబరు 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు క్రిస్మస్ పండుగను ఎంతో వేడుకగా జరిపేవారని, క్వయిర్, కేరల్స్ ఎంతో సందడిగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. యేసు ప్రభువు ఈ లోకానికి వెలగుగా వచ్చారని, అందరి జీవితాలు వెలుగుగా ఉండాలని ఆయన ఆశించారన్నారు. కాకినాడ సిటీ ఎంఎల్ఏ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున క్రిస్మస్ వేడుకలు జరపాలని సియం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కాకినాడ నగరంలో ఫెలోషిప్ పాస్టర్స్ అందరూ వచ్చారని, ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కొన్ని పండుగలు కొన్ని రాష్ట్రాలకే పరిమితమని ప్రపంచమంతా జరుపుకునేది క్రిస్మస్ పండుగ ఒకటేనని ఆయన తెలిపారు. చర్చి నిర్మాణాలు, బరియల్ గ్రౌండ్స్ నిర్మాణాలు ప్రభుత్వం చేపడుతోందన్నారు. జరుసలెం యాత్రకు పేదవారికి 50 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సుంకర పావని ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బైబిల్ గ్రంధంలో నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించు అనే వార్తను అందరూ అన్వయించుకోవాలని, బైబిల్ గ్రంధంలోని మాటలు ఆచరించడం వలన శాంతి సంతోషాలతో ఉంటారన్నారు. ప్రభుత్వం మైనారిటీ శాఖ ద్వారా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అమలుచేసి రుణాలు, సబ్సిడీలు అందజేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున్ మాట్లాడుతూ ప్రజల జీవితాలలో చీకటి తొలగించి వెలుగు నింపాలని, శాంతి, సంతోషాలతో జీవించాలని క్రీస్తు బోధించారన్నారు. ఆయన అందరకీ ఆదర్శంగా నిలిచారని ఆ బాటలో అందరూ నడవాలని తెలిపారు. తొలుత క్రిస్మస్ కేకే కట్ చేసి క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. చిన్న పిల్లలు ప్రదర్శించిన క్రిస్మస్ పాటల ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పియం హెన్రీ, విజయ్ కుమార్, బెన్నీ జోసెఫ్, సిహెచ్ శ్యామ్‌సన్, మైనారిటీ కార్పొరేషన్ ఇడి ప్రభాకరరావు, మైనారిటీ సంక్షేమాధికారి సునీత, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.ఫ్రాన్సిస్, కార్పొరేటర్లు హేమలత గోపి, తదితరులు పాల్గొన్నారు.